నమస్తే తెలంగాణ
కామారెడ్డి
5 | నిజామాబాద్, ఆదివారం 18 ఫిబ్రవరి 2024 | KAMAREDDY

## 20న బోధన్‌కు నిజాంషుగర్స్ పునరుద్ధరణ కమిటీ

- ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి వెల్లడి

బోధన్, ఫిబ్రవరి 17: బోధన్‌కు ఈ నెల 20న నిజాంషుగర్స్ పునరుద్ధరణ కమిటీ రానున్నదని స్థానిక ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి తెలిపారు. రైతుల కోరిక మేరకు నిజాంషుగర్స్ పునరుద్ధరణ కోసం రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన ప్రత్యేక కమిటీ ఫ్యాక్టరీని సందర్శించనున్నదని పేర్కొన్నారు. శనివారం ఆయన బోధన్ పట్టణంలోని నీటిపారుదలశాఖ అతిథి గృహంలో మీడియాతో మాట్లాడారు. నిజాంషుగర్స్ పునరుద్ధరణ కమిటీ సభ్యులైన రాష్ట్ర పరిశ్రమలశాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి, మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్, అధికారుల బృందం సందర్శించనున్నట్లు తెలిపారు. అదే రోజు చెరుకు రైతులతో కమిటీ సమావేశమై వారి అభిప్రాయాలను తీసుకుంటుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు.

## రవాణా శాఖ అధికారుల బదిలీ

ఖలీల్‌వాడి / కామారెడ్డి, ఫిబ్రవరి 17: ఉమ్మడి నిజామాబాద్ జిల్లాకు చెందిన రవాణా శాఖ అధికారులను ప్రభుత్వం బదిలీ చేసింది. నిజామాబాద్ డిప్యూటీ ట్రాన్స్‌పోర్ట్ కమిషనర్ డాక్టర్ వెంకటరమణ సంగారెడ్డికి బదిలీ అయ్యారు. ఆయన స్థానంలో మహబూబ్‌నగర్‌లో పనిచేస్తున్న దుర్గాప్రమీలను నియమించారు. కామారెడ్డి జిల్లా రవాణా శాఖ అధికారిణి డాక్టర్ ఎన్. వాణిని హైదరాబాద్‌కు బదిలీ చేశారు. ఆమె స్థానంలో కె.శ్రీనివాస్ రెడ్డిని ప్రభుత్వం నియమించింది.

### అడిషనల్ డీసీపీగా రమేశ్

వినాయక్‌నగర్, ఫిబ్రవరి 17 : నిజామాబాద్ అదనపు డీసీపీ (ఆపరేషన్స్)ఎస్.రమేశ్‌ను నియమిస్తూ డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ రవిగుప్తా శనివారం ఉత్తర్వులు జారీచేశారు. హైదరాబాద్ విజిలెన్స్, ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగంలో ఉన్న ఆయనను నిజామాబాద్‌కు బదిలీ చేశారు. నిజామాబాద్ అదనపు డీసీపీ (లా అండ్ ఆర్డర్)గా వ్యవహరించిన జయ్‌రామ్‌ను బదిలీ చేసినప్పటికీ.. ఆయన స్థానంలో ఇప్పటివరకు ఎవరినీ నియమించలేదు.

## ఆలయ గద్దె కూల్చివేత

- గిరిజనుల ఆగ్రహం
- ఫారెస్టు బీట్ ఆఫీసర్‌పై దాడి
- రామారెడ్డి మండలం గోకుల్‌తండాలో ఘటన
- దాడిచేసిన వారిపై పోలీసులకు అటవీ అధికారుల ఫిర్యాదు

రామారెడ్డి, ఫిబ్రవరి 17: ఆలయ గద్దె కూల్చివేతపై ఆగ్రహం వ్యక్తంచేస్తూ గిరిజనులు అటవీ బీట్ ఆఫీసర్‌పై దాడిచేశారు. ఈ ఘటన మండలంలోని గోకుల్‌తండాలో శనివారం చోటుచేసుకున్నది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. గోకుల్‌తండాలో అటవీ శాఖకు చెందిన భూమిలో ఈ నెల ఒకటో తేదీన తమ ఆరాధ్యదైవమైన సీత్లా దేవి ఆలయ గద్దె నిర్మాణానికి గిరిజనులు భూమిపూజ చేశారు. నిర్మాణ విషయమై అటవీ అధికారులకు సమాచారం అందించి..గద్దెపై నాలుగు సిమెంట్ స్తంభాలు నిర్మించారు. ఇటీవల దేవతామూర్తుల విగ్రహాలను ప్రతిష్ఠించి పూజలు నిర్వహించారు. గిరిజనులు నిర్మించుకున్న దిమ్మెలను స్థానిక బీట్ ఆఫీసర్ శ్రీధర్ శనివారం కూల్చివేతకు దిగారు. దీంతో ఆగ్రహం చెందిన గిరిజనులు బీట్ ఆఫీసర్‌ను వెంబడించి ఆయనపై కారం పొడితో దాడిచేసి, ఆందోళన చేపట్టారు. విషయం తెలుసుకున్న పోలీసులు అక్కడికి చేరుకొని అటవీఅధికారులు, గిరిజనులను సముదాయించారు. ఘటనపై మండల సెక్షన్ ఆఫీసర్ జయశ్రీని సంప్రదించగా.. అటవీశాఖ అనుమతి లేకుండా గద్దె నిర్మించారని తెలిపారు. గద్దెను తొలగింపజేస్తున్న బీట్ ఆఫీసర్‌పై దాడిచేసిన వారిపై పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదుచేసినట్లు చెప్పారు.

## పది, ఇంటర్ పరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లు

అధికారులతో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ కిరణ్‌కుమార్

కంఠేశ్వర్, ఫిబ్రవరి 17 : పదో తరగతి, ఇంటర్ వార్షిక పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని అదనపు కలెక్టర్ కిరణ్‌కుమార్ ..అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్‌లోని తన చాంబర్‌లో సంబంధిత శాఖల అధికారులతో పరీక్షల నిర్వహణపై శనివారం సమీక్ష నిర్వహించారు. ఈ నెల 28 నుంచి మార్చి 19 వరకు ఇంటర్మీడియెట్ పరీక్షలు ప్రతిరోజు ఉదయం 9 నుంచి 12 గంటల వరకు, పదో తరగతి పరీక్షలు మార్చి 18 నుంచి ఏప్రిల్ 2 వరకు ప్రతిరోజు ఉదయం 9.30 నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు నిర్వహించనున్నట్లు వివరించారు. ఇంటర్ పరీక్షలకు 35,346 మంది విద్యార్థులు హాజరు కానుండగా, 57 కేంద్రాలు, పదో తరగతి పరీక్షలకు 22,274 మంది విద్యార్థులకు 143 కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. గ్రామీణ ప్రాంతాల నుంచి వచ్చే విద్యార్థులకు పరీక్షల సమయాలకనుగుణంగా రవాణా సదుపాయం అందుబాటులో ఉండేలా బస్సులు నడిపించాలని ఆర్టీసీ ఆర్ఎం కె.జాన్‌రెడ్డికి సూచించారు. పరీక్షలు జరిగే సమయంలో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడకుండా చూడాలని ట్రాన్స్‌కో అధికారులను ఆదేశించారు. పరీక్ష కేంద్రాల పరిసర ప్రాంతాల్లోని జిరాక్స్ సెంటర్లను మూసివేయించాలని, 144 సెక్షన్ అమలు చేయాలన్నారు. ప్రతిపరీక్షా కేంద్రంలోనూ తప్పనిసరిగా తాగునీటి వసతి అందుబాటులో ఉంచాలని సూచించారు. సమావేశంలో డీఐఈవో రఘురాజ్, జిల్లా విద్యాశాఖ పరీక్షల విభాగం సహాయ కమిషనర్ విజయ్‌భాస్కర్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ఆవిష్కరణలు.. అద్భుతం

- విజయవంతమైన 'వన్ డిస్ట్రిక్ట్ - వన్ ఎగ్జిబిషన్'
- తరలివచ్చిన రైతులు, విద్యార్థులు, ఎఫ్‌పీవోలు

ఆవిష్కరణలను పరిశీలిస్తున్న అధికారులు

కంఠేశ్వర్, ఫిబ్రవరి 17: తెలంగాణ స్టేట్ ఇన్నోవేషన్ సెల్ (టీఎస్ఐసీ) ఆధ్వర్యంలో నాబార్డు సహకారంతో జిల్లా కేంద్రంలోని రాజీవ్ గాంధీ ఆడిటోరియంలో శనివారం 'వన్ డిస్ట్రిక్ట్ – వన్ ఎగ్జిబిషన్' ప్రదర్శన నిర్వహించారు. కార్యక్రమాన్ని జిల్లా వ్యవసాయాధికారి వాజిద్ హుస్సేన్ ప్రారంభించి మాట్లాడారు. వ్యవసాయం, గ్రామీణాభివృద్ధిలో రైతులు, వాటాదారుల ప్రయోజనం కోసం ప్రదర్శనను ఏర్పాటు చేశామన్నారు. ఎగ్జిబిషన్ నిర్వహణతో వినూత్న పరిష్కారాలను అన్వేషించేందుకు ఆస్కారం లభించిందన్నారు. రైతులు, విద్యార్థులు, రైతు ఉత్పత్తిదారుల సంస్థలు (ఎఫ్‌పీవోలు), స్వయం సహాయక బృందాలు పెద్ద సంఖ్యలో తరలివచ్చాయి. వ్యవసాయం, నీటిపారుదల, వ్యర్థాలనిర్వహణ, పాడి పరిశ్రమ, గ్రామీణాభివృద్ధి తదితర అంశాల్లో క్షేత్రస్థాయిలో ఎదురయ్యే సవాళ్లను పరిష్కరించేందుకు మార్కెట్‌కు సిద్ధంగా ఉన్న తక్కువ ధర ఆవిష్కరణలను 30 మంది పల్లె సృజన, ఆవిష్కర్తలు ప్రదర్శించారు. ఈడీఎం కార్తీక్, టీఎస్ఐసీ పీఆర్ మేనేజర్ బుద్ధవరపు వాణి, అధికారులు పాల్గొన్నారు.

## ఘనంగా జననేత జన్మదిన వేడుకలు

బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ 70వ జన్మదిన వేడుకలు ఉమ్మడి జిల్లాలో శనివారం ఘనంగా నిర్వహించారు. జిల్లా కేంద్రాలతోపాటు గ్రామగ్రామాన పార్టీ శ్రేణులు, అభిమానులు సంబురాలు చేసుకొన్నారు. వేడుకల్లో ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొని కేక్ కట్‌చేసి శుభాకాంక్షలు తెలిపారు. కేసీఆర్ బర్త్‌డే సందర్భంగా పార్టీ శ్రేణులు ఆలయాల్లో ప్రత్యేక పూజలు, అభిషేకాలు, అన్నదానాలు, రోగులకు పండ్ల పంపిణీ తదితర కార్యక్రమాలు చేపట్టాయి.

కామారెడ్డిలో మాజీ విప్ గంప గోవర్ధన్‌కు కేక్ తినిపిస్తున్న బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు ప్రభాకర్‌రెడ్డి

వర్నిలో కేక్ కట్‌చేస్తున్న డీసీసీబీ చైర్మన్ పోచారం భాస్కర్‌రెడ్డి, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు సురేందర్‌రెడ్డి తదితరులు

## ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్

- ఆ పార్టీకి ప్రజలే బుద్ధి చెబుతారు..
- మళ్లీ అధికారంలోకి వస్తాం
- కార్యకర్తలు అధైర్యపడొద్దు.. అండగా ఉంటా
- బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనంలో అర్బన్ మాజీ ఎమ్మెల్యే బిగాల గణేశ్‌గుప్తా

ఖలీల్‌వాడి, ఫిబ్రవరి 17: కాంగ్రెస్ పార్టీ ఆచరణ సాధ్యం కాని హామీలను ఇచ్చి ప్రజలను మోసం చేసిందని నిజామాబాద్ అర్బన్ మాజీ ఎమ్మెల్యే బిగాల గణేశ్‌గుప్తా అన్నారు. రాబోయే రోజుల్లో ఆ పార్టీకి ప్రజలే బుద్ధి చెబుతారని పేర్కొన్నారు. నగరంలోని బీఆర్ఎస్ జిల్లా కార్యాలయంలో శనివారం పార్టీ అధినేత కేసీఆర్ జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బిగాల హాజరై పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి కేక్ కట్‌చేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనంలో మాట్లాడుతూ..బీఆర్ఎస్ మళ్లీ అధికారంలోకి రావడం తథ్యమని పేర్కొన్నారు. పార్టీని నమ్ముకుని వెన్నంటే ఉండే కార్యకర్తలు, నాయకులకు ప్రాధాన్యం ఇస్తామన్నారు. యువకులతో పార్టీకి పునర్జీవం తెస్తామని, ప్రతి కార్యకర్తకూ అండగా ఉంటామని భరోసానిచ్చారు. పదేండ్లలో నియోజకవర్గంలో తాను చేసిన అభివృద్ధిని వివరించారు. రైల్వే అండర్ బ్రిడ్జి, మినీ ట్యాంక్‌బండ్, ఐటీ హబ్ ఇలా ఎన్నో ఏర్పాటు చేసినట్లు తెలిపారు. నగరాన్ని సుందరంగా తీర్చిదిద్దినట్లు చెప్పారు. ఇటీవల జరిగిన ఎన్నికల్లో ప్రజలు తమను తిరస్కరించలేదని, ఎన్నికలకు ముందు జరిగిన కొన్ని పరిణామాలతో వేరే వారికి అవకాశం ఇచ్చారని తెలిపారు. గెలుపోటములతో సంబంధం లేకుండా పనిచేయాలన్నారు. కార్యక్రమంలో నుడా మాజీ చైర్మన్ ప్రభాకర్‌రెడ్డి, పార్టీ నగర అధ్యక్షుడు సిర్ప రాజు, సీనియర్ నాయకులు సుజిత్‌సింగ్ ఠాకూర్, సత్యప్రకాశ్, రవిచందర్, దండు చంద్రశేఖర్, దారం సాయిలు, మాయావర్ సాయిరాం, దండు రాజేంద్రప్రసాద్, మీర్ మజాజ్‌అలీ, నవీద్ ఇక్బాల్, ఫయాజ్, కార్పొరేటర్లు ఖుద్దూస్, లావణ్య, నవీన్, ధర్మపురి, ఉమారాణి, సాయివర్ధన్, పార్టీ బీసీసెల్ అధ్యక్షుడు గాండ్ల లింగం, ఎస్సీసెల్ అధ్యక్షుడు నీలగిరి రాజు, ఎస్టీసెల్ అధ్యక్షురాలు చాంగుబాయి, నాయకులు, కార్యకర్తలు, యువకులు, మహిళలు పాల్గొన్నారు.

కేసీఆర్ జన్మదినం సందర్భంగా నిజామాబాద్ బీఆర్ఎస్ కార్యాలయంలో బిగాల గణేశ్‌గుప్తా ఆధ్వర్యంలో సంబురాలు చేసుకుంటున్న పార్టీ శ్రేణులు

## సండే స్పెషల్

## భరతమాత నమోస్తుతే..



భరత మాత పాత విగ్రహం

- ఏండ్లుగా భరతమాతకు పూజలు
- వారణాసి తర్వాత రెండో ఆలయం
- దేశభక్తిని చాటుకుంటున్న బిచ్కుంద వాసులు

ప్రతి గ్రామంలో గ్రామదేవతల ఆలయాలు, దేవుళ్ల ఆలయాలు దర్శనమిస్తూనే ఉంటాయి. కానీ ఈ గ్రామంలోని ఆలయంలో గ్రామ దేవతలు కాకుండా ఎక్కడాలేనివిధంగా భరతమాత దర్శనమిస్తున్నది. ఈ భరతమాతకు గ్రామస్తులంతా పూజలు చేస్తూ ప్రతి ఏడాది ఉత్సవాలు నిర్వహిస్తూ దేశభక్తిని చాటుకుంటున్నారు. వారణాసిలో మొట్టమొదటగా భరతమాతకు ఆలయం నిర్మించగా, రెండోది తెలంగాణలో నిర్మాణం కావడం విశేషం.

– బిచ్కుంద, ఫిబ్రవరి 17

గర్భగుడిలో ప్రతిష్ఠించిన భరతమాత విగ్రహం

కామారెడ్డి జిల్లా బిచ్కుంద మండలంలో భరతమాత ఆలయం ఉన్నది. ఈ ఆలయాన్ని పిస్క లక్ష్మయ్య అనే స్వాతంత్ర్య సమరయోధుడు 1950వ సంవత్సరంలో ఓ గుడిసెలో ఓ విగ్రహాన్ని ప్రతిష్ఠించాడు. ఆ తర్వాత కొద్దిరోజులకు బుర్రి గంగారాం, నక్క(మంగలి) రామన్న, అల్లి గంగారాం సహకారంతో పూర్తిస్థాయిలో ఆలయాన్ని నిర్మించారు. గ్రామంలోని కొంతమంది దాతలు ఆలయ నిర్మాణానికి కావాల్సిన స్థలాన్ని ఇచ్చారు. అంతేకాదు ఆ గ్రామంలోని పద్మశాలీ సంఘం సభ్యులు ఆలయ నిర్మాణ పనులు నడుస్తుండగానే తాము కూడా ముందుకొచ్చారు. 1982 సమయంలో పెండింగ్‌లో ఉన్న పనులను పూర్తిచేసి భరతమాత విగ్రహంతోపాటు నవగ్రహాలను, పలు దేవతా విగ్రహాలను కూడా ప్రతిష్ఠించారు. అన్ని దేవాలయాల్లో జరిగినట్లుగానే ఈ ఆలయంలో కూడా ప్రతిరోజూ ధూప దీప నైవేద్యాలు సమర్పించేందుకు పూజారిని కూడా నియమించారు. ఈ ఆలయానికి మరో విశిష్టత కూడా ఉన్నది. ప్రతి ఏటా ఈ ఆలయంలో భరతమాత జయంతి వేడుకలను మార్గశిర శుక్ల పక్షి రోజున ఘనంగా నిర్వహిస్తారు. ఆ రోజున గ్రామస్తులందరూ ఆలయంలో ఉదయం నుంచే పూజలు, అర్చనలు నిర్వహిస్తారు. భరతమాత గుడిలో మొక్కులు తీర్చుకుంటారు. అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తారు. భారతదేశ విశిష్టత గొప్పతనాన్ని చాటిచెప్పేందుకు ఈ ఆలయం నిర్మించినట్లు స్థానికులు చెబుతారు. ఎంతో ప్రతిష్టాత్మకమైన ఈ ఆలయానికి తెలంగాణ రాష్ట్రం నుంచే కాకుండా పొరుగున ఉన్న మహారాష్ట్ర, కర్ణాటకల నుంచి కూడా భక్తులు వస్తారు.



నూతనంగా నిర్మించిన ఆలయాలు

### కోర్కెలు తీర్చే కొంగుబంగారం..

ఇక్కడి భరతమాత విగ్రహానికి ప్రత్యేక విశిష్టత ఉన్నది. కోరికలు తీర్చే కొంగుబంగారంగా విరాజిల్లుతున్నది. పూర్వం ప్రతిష్ఠించిన విగ్రహం శిథిలావస్థకు చేరుకోగా గ్రామస్తుల సహకారంతో గతేడాది ఫిబ్రవరిలో పంచదాతు విగ్రహాన్ని చేయించి పున:ప్రతిష్ఠించాం.

**- మాలెగాం పరమేశ్,**
**బిచ్కుంద పద్మశాలీ సంఘం అధ్యక్షుడు**

## 2024 జెఈఈ మెయిన్స్ ఫలితాలలో KAKATIYA రికార్డ్

2024 JEE Mains జిల్లా 1, 2, 3 స్థానాలే కాకుండా 90% పైనా సాధించిన 17 మంది కాకతీయ విద్యార్థులను అభినందిస్తున్న జిల్లా ఇంటర్మీడియట్ బోర్డు అధికారి కె. రఘురాజ్ గారు, డైరెక్టర్ సి.హెచ్. రామోజీరావు, ప్రిన్సిపాల్స్ వి. రణధీష్, సందీప్ కులకర్ణి, ఇంచార్జి శ్యాం

MD.Minahaj
99.68%tile
Dist.1st
JEE-Mains-2024

**2024 IIT-Mains లో నాకు 99.68% tile రావటం KOS లో తీసుకున్న శిక్షణ యొక్క ఫలితమే.** KOSలో గతంలో చదివి 13.2.2024న విడుదలైన IIT Mains 2024 ఫలితాల్లో మా తల్లిదండ్రులు గర్వించే విధంగా జాతీయ స్థాయిలో 99.68%tile సాధించాను. IIT/Medicalలో రాణించాలంటే స్కూల్ స్థాయిలోనే పక్కాగా Real IIT/Medical Foundationలో శిక్షణ ఇచ్చే స్కూల్‌లో చేరాలి. నేను గతంలో KOS స్కూల్ నిజామాబాద్‌లో చదివాను. ఈ 2024 మెయిన్స్ ఫలితాల్లో 99.68% tile సాధించాను. KOS స్కూల్‌లో ప్రతి సబ్జెక్టుపై IIT/Medical Foundation కు ఇంటర్, ఎంసెట్ స్థాయి లెక్చరర్లతో మా డైరెక్టర్ Ch.రామోజీరావు IITIAN శిక్షణ ఇప్పించారు. గతంలో KOS లోనే ప్రతిరోజు ప్రతి సబ్జెక్టుపై శిక్షణ తీసుకోవడం వల్లనే ఇటీవల విడుదలైన IIT-Mains ఫలితాలలో 99.68%tile సాధించి మా తల్లిదండ్రుల గౌరవాన్ని నిలిపాను.

Ch.Ramoji Rao
IITIAN
Director

KOS లో మెరుగైన విద్యా ప్రమాణాలతో బోధన సాగిస్తున్నాం. తద్వారానే ఇంటర్ చదువుతున్న మా విద్యార్థులు ఇంటర్‌తో పాటు తొలి ప్రయత్నంలోనే 2024 జెయియి మేయిన్స్‌లో గత రెండు సంవత్సరాల నుండి జిల్లాలో మొదటి మూడు ర్యాంకులు కైవసం చేసుకున్నాం. ఈ సారి కూడా మొదటి మూడు ర్యాంకులతో పాటు 50 మంది ఐఐటీ అడ్వాన్సుకు అర్హత సాధించారు.

కాకతీయ విద్యార్థులు 2024 JEE Mains ఫలితాలలో జిల్లా మొదటి 3 స్థానాలు దక్కించుకోవడం 50 మందికి పైగా అడ్వాన్స్‌లో అర్హత సాధించడం కేవలం స్కూల్ స్థాయి నుండే నిరంతర సూక్ష్మస్థాయి ప్రణాళికలు మరియు ప్రత్యక్ష పర్యవేక్షణే కారణం. ఈ ఫలితాలు జిల్లాకే గర్వకారణం.

Ch.Tejaswini
M.Tech(PhD)
CSE
Director

**స్కూల్ స్థాయిలో KOS Real IIT/Medical Foundation శిక్షణే నా ఈ జాతీయ స్థాయి 2024 IIT-Mains 99.22%tile కి పునాది.** KOS స్కూల్‌లో వేరే స్కూల్ మాదిరిగా మొక్కుబడిగా శిక్షణ ఉండదు. ఇక్కడ ప్రతి రోజు ప్రతి సబ్జెక్టుపై Real IIT/Medical Foundation పై ఇంటర్, ఎంసెట్ స్థాయి లెక్చరర్లతో శిక్షణ ఇస్తారు. గతంలో KOS స్కూల్‌లో శిక్షణ వల్లనే ఈ రోజు IIT-Mains 2024 99.22%tile జాతీయ స్థాయిలో సాధించాను. ఈ నూతన జాతీయ విద్యావిధానంలో IIT/Medical రాణించాలంటే ఇంటర్‌లో చదువుతానంటే కుదరదు. స్కూల్ స్థాయిలోనే తల్లిదండ్రులు జాగ్రత్త పడాలి. Real IIT/Medical Foundation పై ప్రతి సబ్జెక్టు ప్రతి రోజు ఇంటర్ & ఎంసెట్ స్థాయి లెక్చరర్లతో శిక్షణ ఇప్పిస్తరో ఆ స్కూల్‌లోనే చదవాలి. KOS స్కూల్ స్థాయిలో మా డైరెక్టర్ Ch.తేజస్విని M.Tech (Ph.D) CSE గారి ప్రణాళికలు, ప్రోత్సాహం వల్లనే నేను ఈ రోజు Dist.3వ ర్యాంకు సాధించాను. నా తల్లిదండ్రుల కలలను, ఆశయాలను నెరవేర్చాను.

B.Shivapratham
99.22%tile
Dist.3rd
JEE-Mains-2024